# మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి

- కాంగ్రెస్, బీజేపీని నమ్మితే అంధకారమే
- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- మహబూబ్ పేట, మర్రిగూడెం, చొల్లేరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



యాదగిరిగుట్ట: మహబూబ్‌పేటలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, అక్టోబర్ 6 : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి తెలిపారు. ఇంటింటికి పథకాలను చేరవేస్తూ మరింత సేవ చేస్తానని హామీనిచ్చారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండలంలోని మహబూబ్‌పేటలో రూ.3.60 కోట్లతో బీటీ రోడ్డు, మర్రిగూడెంలో రూ. 20లక్షలతో పంచాయతీ భవనం, చొల్లేరులో రూ.1.50కోట్లతో బీటీ రోడ్డు, రూ.8లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్, రూ.10లక్షలతో యువజన భవనం, రూ.20లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఇన్నాళ్లు కనిపించని కాంగ్రెస్, బీజేపీ నేతలు.. ఎన్నికలు వస్తున్నాయని గ్రామాల మీద పడ్డారని, అసత్య ప్రచారం చేస్తూ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారన్నారు. వారు చెప్పేవన్నీ అబద్ధాలేనని నమ్మితే మోసపోతారని వివరించారు. 60 ఏండ్లలో జరుగని అభివృద్ధిని తొమ్మిదేండ్లల్లోనే చేసి చూపామన్నారు. తుర్కపల్లి జీఎల్‌బీఆర్ ట్యాంకు నుంచి ఆవాస మండలాలైన యాదగిరిగుట్ట, ఆలేరు, మోటకొండూర్, ఆత్మకూరు(ఎం), రాజాపేట, గుండాల, బొమ్మలరామారం మండలాలకు జలాలు వస్తున్నాయన్నారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లోని 324 అవాస గ్రామాల్లో 74,306 ఇండ్లకు నల్లా కనెక్షన్లు ఇచ్చామని తెలిపారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా మూడు విడతల్లో రూ. 112.35కోట్లతో 579 చెరువులను ఆధునీకరించామని, తద్వారా ప్రస్తుతం ప్రతి గ్రామంలోని చెరువులు జలకళతో స్వాగతం పలుకుతున్నాయన్నారు. ఆడబిడ్డలందరూ సంతోషంగా ఉండాలని, ప్రతీ ఏడాది దసరా పండుగకు సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరెలను అందిస్తున్నారని చెప్పారు. నిజాయితీ, నిబద్ధతతో పనిచేసి నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. విడతల వారీగా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కల్లబొల్లి మాటలను నమ్మితే నిండా మునగడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తోటకూరి అనూరాధ, మహబూబ్‌పేట సర్పంచ్ ఆరే స్వరూపామల్లేశ్‌గౌడ్, మదర్ డెయిరీ డైరెక్టర్ కందాల అలివేలు, చొల్లేరు సర్పంచ్ తోటకూరి బీరయ్య, ఎంపీటీసీ కొక్కలకొండ అరుణ, ఉప సర్పంచ్ పల్లెపాటి ప్రభాకర్, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గాజుల రఘుపతి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం గృహలక్ష్మి పథకం

ఆలేరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం నిరుపేదలకు వరంలాంటిదని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలో 260 మందికి గృహలక్ష్మి మంజూరు పత్రాలను ఆమె అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతిప్రవీణ్, బీఆర్‌ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు పుట్ట మల్లేశ్‌గౌడ్, గంగుల శ్రీనివాస్‌యాదవ్, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

యాదగిరిగుట్ట : గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేస్తున్నదని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వంగపల్లిలో నియోజకవర్గంలోని 8 మండలాలు, 2 మున్సిపాలిటీల్లో 185 క్రీడా ప్రాంగణాలకు 24 రకాల స్పోర్ట్స్ కిట్లను ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. క్రీడలకు ప్రభుత్వం సముచితస్థానం కల్పిస్తున్నదని, క్రీడాకారులు సద్వినియోగించుకోవాలని సూచించారు. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 185 క్రీడా ప్రాంగణాలను పూర్తి చేశామని, మరిన్ని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా యువజన క్రీడాధికారి ధనుంజనేయులు, జడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డి, జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు ఎరుకల సుధ, శంకరయ్య, జడ్పీటీసీలు తోటకూరి అనూరాధ, పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీపీ భూక్యా సుశీల, పైళ్ల ఇందిర, ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## అల్పాహారంతో చదువుపై ఏకాగ్రత

- మర్యాలలో సీఎం అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ సునీత

బొమ్మలరామారం, అక్టోబర్ 6 : సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీంతో విద్యార్థుల్లో చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. మండలంలోని మర్యాల జడ్పీహెచ్‌ఎస్‌లో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని శుక్రవారం వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అల్పాహారంతో విద్యార్థుల్లో పౌష్టికాహార లోపం తొలగిపోవడంతో పాటు హాజరు శాతం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేశ్, జడ్పీ ఉపాధ్యక్షుడు బిక్కునాయక్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్‌గౌడ్, ఎంపీటీసీ కుర్మిండ్ల అనీత, డీఈఓ కృష్ణారెడ్డి, ఎంఈఓ కృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ గూదె బాలనర్సింహ, జీహెచ్‌ఎం నిర్మల పాల్గొన్నారు.

## డీసీసీబీ డైరెక్టర్‌గా రాంచందర్



రాంచందర్‌కు నియామక పత్రం అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, అక్టోబర్ 6 : నల్లగొండ డీసీసీబీ డైరెక్టర్‌గా మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన మొగిలిపాక రాంచందర్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం నల్లగొండలోని డీసీసీబీ కార్యాలయంలో రాంచందర్‌కు డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు మొగిలిపాక రమేశ్, మండల సెక్రటరీ జనరల్ ఆరే స్వామిగౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా బీసీ సెల్ నాయకులు గడ్డం చంద్రం, మండల నాయకులు మొగిలిపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రంగాపూర్‌కు ప్రభుత్వ విప్ రాక

బొమ్మలరామారం, అక్టోబర్ 6 : మండలంలోని రంగాపూర్‌లో గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడానికి శనివారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి రానున్నట్లు ఎంపీడీఓ సరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని శివ ఫంక్షన్‌హాల్‌లో మధ్యాహ్నం 3గంటలకు జరిగే కార్యక్రమానికి లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## మహేంద్ర యువసేన పారుపల్లి గ్రామ కమిటీ ఎన్నిక

రాజాపేట, అక్టోబర్ 6 : మండలంలోని పారుపల్లిలో శుక్రవారం మహేంద్ర యువసేన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూపతి బాలరాజు, కార్యదర్శిగా రాసమల్ల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా కాలే శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మోత్కుపల్లి జ్యోతీప్రవీణ్, మాజీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి, మహేంద్ర యువసేన మండలాధ్యక్షుడు బిల్లకుదురు రాజు, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, సర్పంచ్ స్వరూపారాంరెడ్డి, నాయకులు అజ్గర్, మోత్కుపల్లి నవీన్, గజ్జల రాజు, మహేశ్ పాల్గొన్నారు.



చౌటుప్పల్ : బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు

## బతుకమ్మ చీరెల పంపిణీ

చౌటుప్పల్, అక్టోబర్ 6 : పట్టణంలోని బంగారిగడ్డ శాదీఖానలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు శుక్రవారం బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బాబాషరీఫ్, నాయకులు ముషీర్, కరీం పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంతో పాటు తిమ్మాపురం, తుక్కాపురం, కప్రాయపల్లి, రహీంఖాన్‌పేటలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ బండారి యాదగిరి, సర్పంచులు నగేశ్, రాంరెడ్డి, వరలక్ష్మి, రాజు, ఎంపీటీసీ సత్యనారాయణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

చౌటుప్పల రూరల్ : మండలంలోని దండు మల్కాపురంలో సర్పంచ్ ఎలువర్తి యాదగిరి బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్‌రావు, ఉప సర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : తిమ్మాపురంలో చీరెలు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ సత్యనారాయణ

## ఎదురులేని శక్తిగా బీఆర్‌ఎస్

ఆ పార్టీ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 6 : రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎదురులేని శక్తిగా నిలుస్తుందని ఆ పార్టీ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో సర్పంచ్ కొల సత్తయ్యగౌడ్, రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ కొరె భిక్షపతి, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు నరుకుడుబిందెల సైదులు, సుంచు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పురుషోత్తం, ఆంజనేయులు, స్వామి, మధుసూదన్, మహేశ్, నాగరాజు పాల్గొన్నారు.

## కాచారం బీఆర్‌ఎస్ గ్రామ శాఖ ఎన్నిక

యాదగిరిగుట్ట, అక్టోబర్ 6 : మండలంలోని కాచారం బీఆర్‌ఎస్ గ్రామ కమిటీని పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య సమక్షంలో శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇప్ప శ్రీనివాస్, ఉపాధ్యకులుగా సుంచు మల్లయ్య, కొండం రాజశేఖర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్‌గా బెజాడి శ్రీకాంత్, కోశాధికారిగా దుంపల దేశాయిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా ఇప్ప వెంకటేశ్, మాయ వెంకటేశ్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండ అరుణాఅశోక్‌రెడ్డి, ఉప సర్పంచ్ పుట్ట శ్రీను, బీఆర్‌ఎస్ నాయకులు కొండం నర్సిరెడ్డి, ఇప్ప సుభాశ్, స్వర్గం నరహరి, లక్ష్మణ్, గార్లపాటి మహేందర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |